

పాతబీటు బజార్ ప్రాంతంలో డ్రైనేజీని పరిశీలిస్తున్న మేయర్ సుధారాణి

# పారిశుధ్య పనులు పక్కాగా చేపట్టాలి

- నగరంలోని 66 డివిజన్లలో కార్యాచరణ చేయాలి
- మరో డంపింగ్ యార్డు కోసం ఏర్పాట్లు చేయాలి
- మేయర్ గుండు సుధారాణి

వరంగల్, ఏప్రిల్ 21: నగరంలో పారిశుధ్య పనులను పక్కాగా చేపట్టాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. పాతబీటు బజార్ ప్రాంతంలోని డ్రైనేజీలను సోమవారం ఆమె తనిఖీ చేశారు. డ్రైనేజీ, రోడ్లపై ఉన్న చెత్తను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం రద్దీగా ఉండే వ్యాపార కూడళ్ల రోడ్లపై చెత్త కుప్పలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఎంహెచ్‌వో రాజేశ్, డీఈ ముజామిల్ ఉన్నారు. అనంతరం మేయర్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్‌తో కలిసి పారిశుధ్య పనులపై సమీక్షించారు. నాలా పూడికతీత ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే వర్షాకాలంలో భారీ వానలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ సూచిస్తున్న నేపథ్యంలో ఇప్పటి నుంచే నాలాల పూడికతీత పనులపై ముందస్తు చర్యలు చేపట్టేందుకు ప్రజారోగ్య విభాగం అధికారులను సన్నద్ధం చేయాలన్నారు. గ్రేటర్‌లోని 66 డివిజన్లలో కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. సెప్టిక్ క్లీనర్స్ వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలన్నారు. రాంపూర్ డంపింగ్ యార్డులో మరో బయో మైనింగ్ యూనిట్ కోసం టెండర్లు పిలవాలని సూచించారు. మరో డంపింగ్ యార్డు కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం డంపింగ్ యార్డులో చెత్త నియంత్రించడానికి చేపట్టాల్సిన చర్యలపై విభాషా సొల్యూషన్స్ ప్రతినిధులతో మేయర్, కమిషనర్ చర్చించారు. వేసవిలో డంపింగ్ యార్డు చెత్త నుంచి వచ్చే పొగను నియంత్రించడానికి చెత్త నిల్వలపై నీళ్లు చల్లాలని సంస్థ ప్రతినిధులు సూచించారు.

**సిబ్బంది ఆరోగ్య రక్షణకు చర్యలు**

వేసవిలో పారిశుధ్య కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మేయర్ గుండు సుధారాణి అన్నారు. కార్మికులు ఎండ నుంచి రక్షణ పొందేందుకు బల్దియా కార్యాలయంలో కమిషనర్‌తో కలిసి టోపీలు అందజేశారు. త్వరలోనే వాటర్ బాటిళ్లు అందజేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే బల్దియాలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బందికి టోపీలు అందజేస్తామన్నారు. అలాగే, కమిషనర్‌తో కలిసి టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎల్‌ఆర్‌ఎస్ పురోగతిపై మేయర్ సమీక్షించారు. ఎల్‌ఆర్‌ఎస్ స్కీంలో ఈ నెల 30 వరకు ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ప్రజలు వినియోగించుకునేలా చూడాలన్నారు. లక్షకు పైగా దరఖాస్తులు రాగా, 72,197 మందికి ఫీజు ఇంటిమేషన్ లెటర్లు పంపిచామని, 24,670 మంది ఫీజు చెల్లించారని అధికారులు తెలిపారు. మిగిలిన 49 వేల మంది దరఖాస్తుదారులు క్రమబద్ధీకరణ ఫీజు చెల్లించేలా అవగాహన కల్పించాలని మేయర్ సూచించారు.

## కేఎంసీలో సైక్లింగ్ క్లబ్, స్టూడెంట్ బాడీ రూమ్స్ ప్రారంభం



సైక్లింగ్ క్లబ్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ రామ్‌కుమార్‌రెడ్డి

వరంగల్‌చౌరస్తా, ఏప్రిల్ 21: కాకతీయ మెడికల్ కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం సైక్లింగ్ క్లబ్, స్టూడెంట్ బాడీ రూమ్‌లను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్‌కుమార్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. విద్యార్థులు శారీరక దృఢత్వాన్ని పెంచుకోవడం, తమ తమ ఆలోచనలు పంచుకోవడం, సమావేశాలు నిర్వహించుకునేందుకు ఈ క్లబ్ తోపాటు బాడీ రూమ్‌లు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ఎంజీఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్‌కుమార్, ప్రొఫెసర్లు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I, **POGULA VARA PRASAD,** R/o H.No: 11-25-531, Kothawada, Warangal Dist-506 002, Telangana. I have changed my minor daughter's name from **POGULA HONEY** to **POGULA ANANYA** for all future purposes.
NTW-17581

**CHANGE OF NAME**

★I, **POGULA VARA PRASAD,** R/o H.No: 11-25-531, Kothawada, Warangal Dist-506 002, Telangana. I have changed my minor daughter's name from **POGULA TWINKLE** to **POGULA ADVAITHA** for all future purposes.
NTW-17582

**CHANGE OF NAME**

★I, **SONI SREEKANTH** R/o H.No: 16-7-203 Dayanand Colony, Narsampet Road, Warangal Dist - 506 002, Telangana. I have changed my name from **SONI SREEKANTH** to **SONI SRIKANTH** for all future purposes.
NTW-17583

**CHANGE OF NAME**

★I, **MANCHANA RANI M/o MANCHANA CHANDRAKANTH** (Old Name) R/o H.No: 8-9-174, OPP:Jubliee Society Apartments. Station Road Warangal, Polavari Street, VTC: Warangal, District: Warangal Urban- 506 002, T.G.. I have changed my name as **MANCHANA SWARUPA RANI M/o MANCHANA CHANDRAKANTH** for all future purposes.
NTW-17584

**CHANGE OF NAME**

I, **DHARAVATH LAXMAN,** S/o **D. BALU,** R/o H.No. 5-17, Reva Thanda, Mangalavaripet Village, Khanapur Mandal, Warangal District T.G. Have changed my son Name & D.O.B mentioned as **DHARAVATH HEMAYU** instead of **DHARAVATH KARTHIK** and Date of Birth is mentioned as **01-01-2013** instead of **24-03-2013** for all purposes.

**PLOT FOR SALE**



★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552

HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565





నర్సంపేట: పట్టణంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, నెక్కొండ: అప్పల్‌రావుపేటలో ప్రచార వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

# గుండె నిండా గులాబీ జెండా

- రైతు బాంధవుడు కేసీఆర్‌కు జై కొట్టాలి
- రజతోత్సవ సభకు తరలిరావాలి
- బీఆర్‌ఎస్ నాయకుల పిలుపు
- మహాసభకు తరలిరావాలని ప్రచారం

నర్సంపేట, ఏప్రిల్ 21: ప్రజల గుండె నిండా ఎల్లప్పుడూ గులాబీ జెండా ఉంటుందని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించనున్న పార్టీ రజతోత్సవ మహాసభకు అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలిరావాలని కోరుతూ ఇంటింటా ప్రచారంతోపాటు వాడవాడలా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం నర్సంపేట పట్టణంలోని 3వ, 15వ వార్డులో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రైతు బాంధవుడు కేసీఆర్‌కు జై కొట్టాలని పిలుపునిచ్చారు. సభకు దండులా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజ్, మాజీ కౌన్సిలర్లు బండి రమేశ్, బండి ప్రవీణ్, మండల శ్రీనివాస్, పెండెం వెంకటేశ్వర్లు, వాసం సాంబయ్య, శివరాత్రి స్వామి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నర్సంపేట మండలంలోని దాసరిపల్లి, పర్శనాయక్‌తండా, కమ్మపల్లిలో పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, మాజీ జడ్పీటీసీ అజ్మీరా మేఘ్యానాయక్, క్లస్టర్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సభను విజయవంతం చేయాలి**

చెన్నారావుపేట/నెక్కొండ/గీసుగొండ/కాశీబుగ్గ: ఎల్కతుర్తి సభను జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బాల్నె వెంకన్న పిలుపునిచ్చారు. చెన్నారావుపేట మండలంలోని కల్‌నాయక్, కోనాపురం, లింగాపురం, అక్కల్‌చెడలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు జక్క అశోక్, కంది కృష్ణచైతన్యరెడ్డి, అనుముల కుమారస్వామి, సుజాతా సారంగం, గుండాల మహేందర్, తప్పెట రాజేందర్, వీరన్నానాయక్, మురళీనాయక్ పాల్గొన్నారు. నెక్కొండ మండలంలోని అప్పల్‌రావుపేట, చిన్న కోర్పోలులో న్యాయవాది కొమ్ము రమేశ్‌యాదవ్‌తో కలిసి బీఆర్‌ఎస్ నేతలు సన్నాహక సమావేశాలు నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, మాజీ జడ్పీటీసీ లావుడ్యా సరోజా హరికిషన్, బీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షుడు గాదె భద్రయ్య, మండల నాయకులు పాల్గొన్నారు. గీసుగొండ మండలంలోని ఊకల్‌లో పార్టీ నాయకులు గడ్డమీది ధనుంజయ్, కక్కెర్ల, వెంకటేశ్వర్లు, చిన్నపల్లి సుధాకర్, రవీందర్ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. కాశీబుగ్గ ప్రాంతం నుంచి సభకు భారీగా తరలిరావాలని పార్టీ ఎనుమాముల అధ్యక్షుడు సౌరం కల్యాణ్ పిలుపునిచ్చారు.

## హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ శిబిరం

వరంగల్ చౌరస్తా, ఏప్రిల్ 21: నగరం నుంచి హజ్‌యాత్రకు వెళ్లనున్న వారికి వరంగల్ ఐఎంఏ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యాక్సినేషన్ శిబిరాన్ని సోమవారం హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్ ఆధ్వర్యంలో ఓరల్ పోలియో వ్యాక్సిన్, మీనింగ్ కోకల్ వ్యాక్సిన్, సీజనల్ ఇన్ఫ్లూయా వ్యాక్సిన్ వేస్తున్నారు.

**ఆరెపల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం**

కాశీబుగ్గ, ఏప్రిల్ 21: గ్రేటర్ వరంగల్‌లోని 3వ డివిజన్ ఆరెపల్లి గోదాం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం కార్పొరేటర్ జన్ను షీభారాణి అనిల్ ప్రారంభించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు నేరెళ్ల రాజు, జన్ను ఉల్లాస కరుణాకర్, లింగం కోటి, జన్ను స్వామిదాస్, బుద్ధ పెద్దన్న, ఎల్లంశెట్టి వంశీ, భిక్షపతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జన్ను సుధాకర్, బోయిన ఐలయ్య, వివేక్, దామోదర్ పాల్గొన్నారు.

**విద్యార్థులకు బెడ్స్ పంపిణీ**

పర్వతగిరి, ఏప్రిల్ 21: మండలకేంద్రంలో కేజీబీవీలో రోటరీ క్లబ్ వరంగల్ వారి సౌజన్యంతో విద్యార్థులకు వంద బంక్ బెడ్స్‌ను సోమవారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు బాలకోటిరెడ్డి, రాజా గోపాల్‌రావు, సభ్యులు, ఎంఈవో లింగారెడ్డి, తహసీల్దార్ వెంకటస్వామి, ప్రిన్సిపాల్ నజియా సుల్తానా, అనిల్‌రావు పాల్గొన్నారు.

**అగ్నివీర్‌కు సైనిక్‌స్కూల్ విద్యార్థుల ఎంపిక**

ఖానాపురం, ఏప్రిల్ 21: అశోక్‌నగర్ ఆర్మ్‌డ్ ప్రిపరేటరీ సైనిక్‌స్కూల్‌కు చెందిన ముగ్గురు డిగ్రీ విద్యార్థులు భారత రక్షణ రంగంలో విధులు నిర్వర్తించేందుకు అగ్నివీర్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గట్ల సురేందర్ తెలిపారు. బీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థులు జె.నితిన్, బి.వెంకటేశ్, బీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థి బి.నందేశ్ ఎంపికయ్యారు. ఇటీవల 8 మంది విద్యార్థులు ఎంపికైన విషయం తెలిసిందే. మొత్తంగా 11 మంది విద్యార్థులు అగ్నివీర్‌కు ఎంపికయ్యారు.

**నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి**

రాయపర్తి, ఏప్రిల్ 21: డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. మండలకేంద్రంతోపాటు కొత్తూరులో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఆమె సోమవారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాంట్రాక్టర్లకు సూచనలు చేశారు. ఆమె వెంట జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, టీజీ ఈడబ్ల్యూడీసీ డీఈ రవీందర్‌రెడ్డి, ఏఈ మురళీకృష్ణ, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్‌నాయక్ ఉన్నారు.

**'ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్'**

గీసుగొండ, ఏప్రిల్ 21: వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలో వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేస్తున్నదని తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకుడు, వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం రఘు విమర్శించారు. జాన్‌పాకలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 27న జరిగే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు తెలంగాణ ఉద్యమకారులు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాలు, రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చేలా చూడాలన్నారు. బీఆర్‌ఎస్ నేతలు, ఆదివాసీ సంఘం నేతలు పాల్గొన్నారు.

**వడదెబ్బతో మహిళా కూలీ మృతి**



శ్రీదేవి(ఫైల్)

సంగెం, ఏప్రిల్ 21: వడదెబ్బతో మహిళా కూలీ మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. కాట్రపల్లికి చెందిన గీసగోని శ్రీదేవి(36) ఈ నెల 20న గ్రామంలో మక్కజొన్న చేనులో కంకులు తీసేందుకు కూలి పనికి వెళ్లింది. ఈ క్రమంలో వడదెబ్బకు గురైన ఆమెకు వాంతులు, విరోచనాలు అయ్యాయి. తోటి కూలీలు ఆమెను ఇంటికి తీసుకొచ్చారు. కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో ఎంజీఎం దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున శ్రీదేవి మృతి చెందింది.

**పంట చేల వద్దకు ఉపాధ్యాయుల బడి బాట**

సంగెం, ఏప్రిల్ 21: పంట చేల వద్దకు వెళ్లి బడీడు పిల్లలందరినీ సర్కారు బడిలో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. మండలంలోని ఎల్గూర్‌స్టేషన్, సపావట్ తండాలో సోమవారం టీచర్లు బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఉదయం పూట విద్యార్థుల తల్లిదండ్రులు పనులకు వెళ్లడంతో ఎంఈవో రాము ఉపాధ్యాయులతో కలిసి చేల వద్దకు వెళ్లి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ స్కూళ్లలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. దీంతో 15 మంది విద్యార్థులను ఎల్గూర్‌స్టేషన్ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో కె.దేవేందర్, ఎన్.కుమారస్వామి, సీఆర్పీ డి.శ్రీధర్, ఏఏపీసీ చైర్మన్ అనిత పాల్గొన్నారు.

**చిట్టీల వ్యాపారికి మూడేళ్ల జైలు**

వరంగల్ లీగల్, ఏప్రిల్ 21: ప్రజలను మోసం చేసిన చిట్టీల వ్యాపారికి మూడేళ్ల జైలు శిక్ష, రూ. 10 వేల జరిమానా విధిస్తూ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ సోమవారం తీర్పు వెలువరించారు. వరంగల్ ఫోర్ట్‌రోడ్డులో నివసించే గాదె లక్ష్మణ్ చిట్టీలు నిర్వహించేవాడు. అదే ప్రాంతంలో నివసించే పెద్ది హరికృష్ణ, కరీమాబాద్‌లో నివసించే కానిస్టేబుల్ దేవులపల్లి సంపత్‌కుమార్ సభ్యులుగా చేరారు. వీరి చిట్టీ కాలం పూర్తయినా డబ్బులు ఇవ్వకపోవడంతో పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ నిందితుడిపై కేసులు నమోదు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి.. లక్ష్మణ్‌కు జైలుశిక్ష విధించారు.

**జిల్లా ప్రధాన న్యాయమూర్తికి వీడ్కోలు**

వరంగల్‌లీగల్, ఏప్రిల్ 21: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తి రమేశ్ బాబుకు న్యాయవాదులు సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పులి సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

## కలెక్టరేట్‌లో ప్రజావాణికి 120 దరఖాస్తులు

**సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేసిన గుడిసెవాసులు**



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నర్సంపేట అంబేద్కర్ నగర్ గుడిసెవాసులు, నాయకులు

ఖిలావరంగల్, ఏప్రిల్ 21: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 120 దరఖాస్తులు వచ్చాయి. ప్రధానంగా రెవెన్యూ శాఖకు చెందినవి 45 దరఖాస్తులు వచ్చాయి. అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి ప్రజల నుంచి స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. కార్యక్రమంలో డీఆర్డీవో కౌసల్యాదేవి, ఆర్డీవోలు సత్యపాల్‌రెడ్డి, ఉమారాణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి పాల్గొన్నారు.

**అంబేద్కర్ నగర్ గుడిసెవాసుల ధర్నా**

నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్‌నగర్ గుడిసెవాసులకు ఇంటి నంబర్లు కేటాయించి మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కలెక్టర్ సత్యశారద ఫొటోపై పలు డిమాండ్లను ముద్రించి కార్యాలయం ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి నినదించారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. నాలుగేళ్ల క్రితం 205 గుడిసెలు వేసుకొని జీవిస్తున్నామని, కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అలాగే, సర్వే నంబర్ 813లో 2.30 ఎకరాల భూమిని రియల్టర్లు కబ్జా చేస్తే అందులోనే గుడిసెలు వేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్, అందె రవి, తడుగుల విజయ్, జలగం రమేశ్ పాల్గొన్నారు.

**రాజకీయ జోక్యాన్ని నివారించాలి**

రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని కోరుతూ తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సంఫీ ఎలేందర్ అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే, ప్రభుత్వ మిగులు భూములను నిరుపేద దళితులకు పంపిణీ చేయాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ దరఖాస్తు తేదీని పొడిగించాలన్నారు. తూర్పులో జర్నలిస్టుల కోసం నిర్మించి డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేయాలని జర్నలిస్టులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని, అధికారులు జర్నలిస్టులతో చర్చించి ఇండ్లు పంపిణీ చేయాలని వినతిపత్రంలో కోరారు. అలాగే, రేషన్ షాపుల్లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం బస్తాలను వెంటనే గోదాములకు తరలించాలని జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.

## ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా విద్యా బోధన: కలెక్టర్


**సర్కారు బడుల్లో ఏఐ ల్యాబ్‌ల ప్రారంభం**



ఏఐ సెంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

రాయపర్తి/నర్సంపేట/గిర్మాజీపేట/నల్లబెల్లి, ఏప్రిల్ 21: ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన అందిస్తున్నట్లు కలెక్టర్ సత్యశారద అన్నారు. మండలంలోని కొండూరు జడ్పీహెచ్‌ఎస్‌లో హెచ్‌ఎం కొనతం పద్మలత అధ్యక్షతన పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. డీఈవో మామిడి జ్ఞానేశ్వర్‌తో కలిసి హాజరైన ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని సర్కారు బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు. అనంతరం పాఠశాలలో ఏఐ సెంటర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్‌నాయక్, ఏఎంవో సృజన్‌తేజ, డీసీఈబీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఇన్‌చార్జి ఎంఈవో శ్రీధర్, ఎంపీవో ప్రకాశ్, పాఠశాల స్థల దాత రత్నాకర్‌రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అబిదాబేగం తదితరులు పాల్గొన్నారు. అలాగే, విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పెంచడానికి టెక్నాలజీ అవసరమని నర్సంపేట ఎంఈవో కొర్ర సారయ్య అన్నారు. మండలంలోని గురిజాల ఎంపీపీఎస్‌లో ఏఐ, ఏఎక్స్‌ఎల్ కంప్యూటర్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం పి.అర్పిత, పార్థసారథి, విద్యాభివృద్ధి కమిటీ బాధ్యుడు సాంబయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అంతేకాకుండా వరంగల్ మట్టెవాడ ప్రాథమిక పాఠశాలలో ఏఐపై కంప్యూటర్ శిక్షణను వరంగల్ ఎంఈవో గంప అశోక్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆకుతోట తేజస్విని, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం అరుణ, జీపీఎస్ హెచ్‌ఎం జీ సులోచన, ఏఏపీ చైర్మన్ లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నల్లబెల్లి మండలం నారక్కపేట ఎంపీపీఎస్‌లో ఏఐ శిక్షణను ఎంఈవో అనురాధ ప్రారంభించారు. హెచ్‌ఎంలు సదానందం, సుధాకర్, ఉషాశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## గ్రీవెన్స్ వినతులపై తక్షణమే స్పందించాలి: కమిషనర్



వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, ఏప్రిల్ 21: గ్రీవెన్స్‌లో ప్రజలు ఇచ్చిన వినతులను తక్షణమే పరిష్కరించాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం కార్పొరేషన్‌లోని తన చాంబర్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. గ్రీవెన్స్‌లో మొత్తం 128 వినతులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్ విభాగానికి 55, ఇంజినీరింగ్ విభాగం 37, ప్రజారోగ్య విభాగం 9, పన్నుల విభాగం 14, తాగునీటి సరఫరా 12, హార్టికల్చర్‌కు సంబంధించి ఒక వినతి వచ్చింది. గ్రీవెన్స్‌లో అదనపు కమిషనర్ జోనా, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, డీఎఫ్‌వో శంకరలింగం, ఇన్‌చార్జి సిటీప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్‌వో రమేశ్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, రాజేశ్వర్, ఎంహెచ్‌వో రాజేశ్, పన్నుల అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

## కాలనీల్లో కనీస వసతులు కల్పించాలని ధర్నా



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

వరంగల్, ఏప్రిల్ 21: జీడబ్ల్యూఎంసీ పరిధిలోని కాలనీల్లో కనీస వసతులు కల్పించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. 15 రోజులపాటు పలు డివిజన్లలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలపై అధ్యయనం చేశామని, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తేలిందన్నారు. స్థానిక సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో సోమవారం కార్పొరేషన్‌లోని బల్దియా ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సీపీఎం ప్రతినిధులు కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు వినతిపత్రం అందజేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రంగయ్య, నాయకులు నలిగంటి రత్నమాల, సింగారపు బాబు, బషీర్, ఆరూరి కుమార్, దుర్గయ్య పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ



కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి దయాకర్‌రావు

పర్వతగిరి, ఏప్రిల్ 21: మండలంలోని ఏబీతండాలో బీఆర్‌ఎస్ గ్రామ సీనియర్ నాయకుడు మంచ్యనాయక్ భార్య అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దయాకర్‌రావు వెంట నాయకులు సోమేశ్వర్‌రావు, దుర్గారావు ఉన్నారు.

## కొత్త చట్టంతో బహుళ ప్రయోజనాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

రాయపర్తి, ఏప్రిల్ 21: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చే భూ భారతి చట్టంతో రైతాంగానికి బహుళ ప్రయోజనాలు ఉంటాయని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి తెలిపారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యశారదతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తాయన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వాహకులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డీఏవో అనురాధ, మండల ప్రత్యేకాధికారి నాగమణి, తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, ఎంపీడీవో గుగులోత్ కిషన్‌నాయక్, ఏవో వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట: స్టాళ్లను పరిశీలిస్తున్న రీజినల్ జాయింట్ డైరెక్టర్

## ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి

**రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీరాణి**

నర్సంపేట/వర్ధన్నపేట/గీసుగొండ, ఏప్రిల్ 21: ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీరాణి కోరారు. పట్టణంలోని రైతు వేదికలో సోమవారం ఐసీడీఎస్ అధికారుల ఆధ్వర్యంలో పోషణపక్షం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ బిడ్డ పుట్టిన తర్వాత మొదటి వెయ్యి రోజులు బలమైన ఆహారం తీసుకోవాలని, అప్పుడే తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో మధురిమ, మెడికల్ ఆఫీసర్ భావన, ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు, ఏఎన్‌ఎంలు కవిత, సునీత, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతిరెడ్డి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. వర్ధన్నపేటలోని 5వ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణపక్షం కార్యక్రమం నిర్వహించారు. పోషకాహారంపై జిల్లా కో ఆర్డినేటర్ పావని మహిళలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అజ్మీరా లలిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. గీసుగొండ మండలంలోని గందేవిపల్లిలో పీడీపీవో డెబోరా ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. మూడేళ్లు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. సూపర్‌వైజర్లు మాధవి, సువర్ణ, అంగన్‌వాడీ టీచర్లు అనితాకుమారి, నిర్మల, స్వరూప,లలిత, ఊర్మిళ, భారతి, నిర్మల, పద్మ పాల్గొన్నారు.

**రెండు రోజులు సామాజిక సేవ చేయాలని కోర్టు తీర్పు**

సంగెం, ఏప్రిల్ 21: గవిచర్లకు చెందిన ఎండీ సర్వర్‌ను తహసీల్దార్ కార్యాలయంలో రెండు రోజులపాటు సామాజిక సేవ చేయాలని సోమవారం వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటేశ్ తీర్పు వెలువరించినట్లు ఎస్సై ఎల్.నరేశ్ తెలిపారు. అన్నదమ్ములైన సర్వర్, యాకూబ్ భూ తగాదాలో కొట్టుకున్నారు. యాకూబ్‌ను జైలుకు పంపించగా, భూతులు తిట్టిన సర్వర్ రెండు రోజులు తహసీల్దార్ కార్యాలయంలో సామాజిక సేవ చేయాలని సూచించారు.

## పక్కా గృహాల ఎంపికలో పారదర్శకత పాటించాలి

వర్ధన్నపేట, ఏప్రిల్ 21: ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసి ప్రజా సంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారుల ఎంపిక కోసం కాంగ్రెస్ నాయకులతో కూడిన ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. కమిటీల ప్రతినిధులు కేవలం అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు, అనర్హులకు పక్కా గృహాలు మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. ఏకపక్షంగా ఎంపిక చేసి పేదలకు అన్యాయం చేస్తే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

## ఇంటర్ విద్యతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు

గిర్మాజీపేట, ఏప్రిల్ 21: ఇంటర్ విద్యతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం హెచ్‌సీఎల్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకొని ఈ నెల 26న ఉదయం 11 గంటలకు హనుమకొండ నక్కలగుట్ట వద్ద ఉన్న ఐసీఎస్‌ఎస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు డీఐఈవో గంగిశెట్టి శ్రీధర్ సుమన్ తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్ ఎంపీసీ, ఎంఈసీ, సీఈసీ, బైపీసీ, ఒకేషనల్ కంప్యూటర్స్ కోర్సు చేసి 60 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. జాబ్‌మేళాకు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట పదో తరగతి, ఇంటర్ మెమో, ఆధార్‌కార్డు జిరాక్స్ పత్రాలతోపాటు ఫొటో, ఆండ్రాయిడ్ మొబైల్ తీసుకురావాలని సూచించారు. వివరాలకు 7569177071, 7981834205 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

## టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

గీసుగొండ, ఏప్రిల్ 21: టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉపాధ్యాయల ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. శాయంపేట గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో పనిస్తూ ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులు సోమవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ పాఠశాలకు వచ్చిన ఆరు నెలల్లోనే పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన తాను అందరి సహకారంతో ఎమ్మెల్సీ అయినట్లు తెలిపారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ తీసుకొచ్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, కార్యదర్శులు గఫార్, శ్రీహరి, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీనివాస్, సంగెం మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు